@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక
బుధవారం 5, మార్చి 2025 || పేజీలు: 04





## వన్యప్రాణులతో

# అనుబంధ క్షణాలు

- ప్రపంచంలోనే అతిపెద్ద ఏనుగుల ఆసుపత్రి సందర్శన
- పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని
- పాలు పట్టిన మోడీ
- వన్యప్రాణులతో అనుబంధం: మోడీ
- వంతారాలో పర్యటించిన ప్రధాని మోదీ

జామ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4: ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, గుజరాత్‌లోని గిర్ అడవుల్లో సఫారీ సందర్శన చేసిన ప్రధా న మంత్రి నరేంద్ర మోదీ, రెండో రోజు మంగళవారం వ న్యప్రాణులతో సమయం గడిపారు. ఆయన వాటికి స్వ యంగా ఆహారం అందజేశారు. జామ్‌నగర్ జిల్లాలోని వన్య ప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రం 'వంతా రా' ను సందర్శించారు. ఈ సందర్భంగా రిలయెన్స్ ఇండ స్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, ఆయన భార్య నీతా అంబా నీ, కుమారుడు అనంత అంబానీ, (మిగతా 2లో..)



## 'అబద్ధాలు చెబితే'

# ప్రజలు నమ్ముతారా?

- చిల్లర ప్రచారాలు మానుకో ఎర్రబెల్లి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

**నియోజకవర్గానికి వస్తున్న సాగు నీటి** కాలువలను పాలకుర్తి మండల శివారులో బోయిగూడ, ఈరవెన్ను, కోతులాబాద్ గ్రామాల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రె స్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. రెండు రోజుల క్రితం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులతో పంటపొలాలకు నీరు అందడం లేదని, పంటపొలాలు ఎండిపోతున్నాయి అని తానే అధికారులకు మాట్లాడినట్టు తన వల్లే కాలువలకు నీళ్లు వచ్చినట్టు పిచ్చి ప్రచారాలు చేసుకోవడం మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆపాలని హెచ్చరించారు.గత కొన్ని రోజులుగా ఎంఎల్ఏ



అమెరికాలో వున్న సరే ప్రతిరోజూ అధికారులతో మాట్లాడి కాలువల ద్వారా సాగు నీరు తీసుకొస్తే అన్ని తానే చేసినట్టు పాలాభిషేకాలు చేయించుకోవడం తగదన్నారు. మేము ఎల్లప్పుడు రైతుల కోసం, రైతుల సమస్యలను తీర్చడానికి (మిగతా 2లో..)

## 'రేషన్ కోటా'

# పెంచండి!

## తెలంగాణకు న్యాయం చేయండి

- రాష్ట్రానికి రావాల్సిన రూ. 1,468 కోట్ల బకాయిలు చేయాలి
- కస్టమ్ మిల్లింగ్ రైస్ గడువు పొడిగించాలి
- రైతుల కోసం కేంద్రం ముందుకు రావాలి
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 4: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని భేటీ అయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్ర పౌర సర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులూ హాజరయ్యారు. రా ష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సమా వేశంలో చర్చ జరిగింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయిలు ఇప్పటికీ కేం ద్రం నుంచి (మిగతా 2లో..)

## 6న కేబినెట్ సమావేశం

- కీలక నిర్ణయాల దిశగా ప్రభుత్వం
- బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చ
- బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక నిర్ణయాలు

2



## 22 లోగా నోటీసులకు

# సమాధానం ఇవ్వాలి

## మార్చి 25కి విచారణ

- తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరు తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. విచారణ సందర్భంగా, ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడిస్తూ, ఇ ప్పటి వరకు తమకు నోటీసులు అందలేదని తెలిపారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గ వా యి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం, అ సెంబ్లీ కార్యదర్శి సహా (మిగతా 2లో..)



## నేటి నుంచి ఇంటర్

# పరీక్షలు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు
- మొత్తం 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- నిముషం నిబంధన ఎత్తివేత..5 నిముషాల వరకు అనుమతి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4: తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు (మిగతా 2లో..)

## కాంగ్రెస్‌లో

# కీచురాళ్లు

- పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించే నేతలు..
- నియోజకవర్గ ఇన్‌చార్జిల వల్ల సమస్యలు వస్తే చర్యలు తప్పవు
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లాలి
- అందరినీ కలుపుకొని ముందుకు సాగాలి
- ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

2



నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
బుధవారం 5, మార్చి 2025

# 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి వాయిదా వేస్తూ, 22వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ సం దర్భంగా, జస్టిస్ బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. "రిజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకు వేచి చూడాలా? ప్రజాస్వామ్య వ్యవస్థలో సకాలంలో నిర్ణయాలు అవసరం. ఆలస్యం చేయడం ద్వారా న్యాయాన్ని కాలరాయడం సమంజసం కాదు. 'ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్' అనే విధానం సరికాదు," అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదిస్తూ, "పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. హైకోర్టులో విచారణ కూడా జరిగింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ తిరస్కరించింది. ఇప్పటికి ఏడాది కావస్తోంది. కావాలనే ఆలస్యం చేస్తున్నారు," అని పేర్కొన్నారు.

# వ్యవసాయంపై అవగాహనలేని సీఎం

- పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదు
- రైతు బీమా పథకానికి ఎగనామం
- గతంలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

వ్యవసాయంపై అసలు సీఎం రేవంత్‌రెడ్డికి కొంచెం కూడా అవగాహన లేదని, అందుకే పంటలు ఎండుతున్నా.. చీమకుట్టినట్టుగా లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షల పరిహారం అందించే పథకం రైతు బీమా.. రైతు చనిపోయిన ఏడు పని దినాలలో రైతు కుటుంబానికి పరిహారం అందేదన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పథకాలలో ఒకటి రైతు బీమా, రైతుబంధు అని యూఎన్ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ ప్రకటించిందని గుర్తుచేవారు. రైతు బీమా పథకం ప్రవేశపెట్టిన తరువాత డిసెంబర్ 4, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు రాష్ట్రంలో 1,18,197 మంది రైతులు మరణించగా రూ.5,909.85 కోట్లు ఆ రైతు కుటుంబాలకు పరిహారంగా అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతు బీమా పథకం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6122.65 కోట్లు ఎల్ఐసీకి ప్రీమియంగా చెల్లించిందని తెలిపారు. ఏడాదికి రూ.1500 కోట్లకు గాను రెండో విడత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.750 కోట్ల ప్రీమియం చెల్లించని కారణంగా ఏడు వేల పైచిలుకు కుటుంబాల పరిహారం పెండింగ్‌లో ఉన్నాయని నిరంజన్ రెడ్డి తెలిపారు. 15 నెలలలో 440కి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు రాదు, నీళ్లు రావు, రైతుబంధు రాదు, రైతు బీమా ప్రీమియం చెల్లించరు.. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమిస్తున్నది? కాంగ్రెస్ అభయహస్తంలో వ్యవసాయానికి రూ.3 లక్షల వడ్డీ లేని రుణం అన్నారు. 24 గంటల కరెంటు అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ మొదలే పెట్టలేదు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఖాళీలను భర్తీ చేయలేదని విమర్శించారు. అసైన్డ్ పోడు భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం అని దాని ఊసెత్తడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కుదువపెట్టి రైతు భరోసా కోసం అని రూ.10 వేల కోట్లు తెచ్చి రెండు నెలలు అవుతుంది.. మూడెకరాల వరకు రైతులకు కూడా రైతు భరోసా నిధులు పడలేదు. మూడెకరాల వరకు రైతు భరోసా ఇచ్చామని వ్యవసాయ మంత్రి చెబుతుంటే.. మూడెకరాల వరకు రైతులకు డబ్బులు వేయాలని ఉప ముఖ్యమంత్రి చెబుతున్నారు. పది వేల కోట్లు తెచ్చిన ప్రభుత్వానికి రూ.750 కోట్లు రైతు బీమా ప్రీమియం చెల్లించడానికి ప్రభుత్వానికి ఎందుకు మనసు రావడంలేదు? ఇది రైతు అనుకూల ప్రభుత్వమా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు బీమాను ప్రభుత్వం నీరు గార్చే ప్రయత్నం చేస్తుంది. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్లు లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు. యాసంగి సీజన్ మొదలయ్యే సమయానికి సమీక్ష చేయడంలో ప్రభుత్వం విఫలమయింది. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వైఫల్యాలకు కారణం కేసీఆర్ అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుంది. రైతులు పంటలు వేసుకున్న తర్వాత రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డితో రైతులు పంటలు వేసుకోవద్దు అని చెప్పించారు. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖా మంత్రి చెప్పకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో సాగునీళ్లకు కొరత లేదని చెప్పించారు. మరి నీటికి, కరెంటుకు సమస్య లేకుంటే రైతులు దేనికి ఆందోళన చెందుతున్నట్లు ప్రభుత్వం సాగునీటి మీద సమీక్ష ఎందుకు చేయలేదు? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

# తిరుమలలో మరోమారు చిరుత సంచారం

- అప్రమత్తంగా ఉండాలని భక్తులకు హెచ్చరిక

తిరుమల, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం రాత్రి తిరుపతి జూ పార్కు రోడ్డులో చిరుత సంచరించింది. వేకువజామున ఒంటిగంట సమయంలో గాలిగోపురం సమీపంలోని మెట్ల మార్గంలో సంచరించింది. నడక మార్గంలోకి వచ్చి.. పిల్లిని వేటాడి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సీసీ కెమెరా దృశ్యాలను చూసి దుకాణదారులు షాక్ అవుతున్నారు. చిరుత సంచారం సమాచారంపై మెట్ల మార్గం వద్ద దుకాణదారులు ఫారెస్ట్, టీటీడీ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీ చేయగా.. చిరుత జాడ ఎక్కడా కనిపించలేదు. టీటీడీ అధికారులు నడక మార్గంలో భక్తులను అలెర్ట్ చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకే 12 ఏళ్ల లోపు చిన్న పిల్లలను నడక మార్గంలో తీసుకెళ్లేందుకు అనుమతిని ఇచ్చారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు. చిరుత సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనలు గురవుతున్నారు.

# అబద్ధాలు చెప్తే ప్రజలు నమ్ముతారా..

(మొదటి పేజీ తరువాయి..)

అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. గత పాలకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గత పది సంవత్సరాలు పరిపాలించి, అప్పుడు రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు తానే అన్ని చేస్తున్నట్లు పంట పొలాల వద్దకు వచ్చి విమర్శించడం ఆయన అలవాటయింది అన్నారు.మేము చెప్పింది చేస్తామని, ఇది మేమే చేశామని ప్రచారం చేసుకోమని ప్రజలు అది అర్థం చేసుకుంటారని తెలియజేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు తీసుకొచ్చి ఏదో అభివృద్ధి చేశానని చెప్పాడు తప్ప ఏం చేశాడో చెప్పాలన్నారు. అప్పుడు చేయలేదు కానీ ఇప్పుడే ఏదో చేసానంటే ఇక్కడ ప్రజలు ఎవరు తెలివి తక్కువ వారు కాదన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో తాను మాట్లాడానని చెప్తున్నాడని, మంత్రి ఉత్తమ్ తో గత పది రోజులుగా మాట్లాడుతున్నది మేమేనన్నారు. గత పది రోజులుగా మా నాయకులు మా ఆదేశాల మేరకు అధికారుల వెంట ఉండి ఉండి నీళ్లు విడుదల చేయించారు అన్నారు. ఆయన నిజంగా మాట్లాడితే ఆ ఆడియో రికార్డును వీడియో రికార్డును కానీ విడుదల చేయాలన్నారు. రైతుల విషయంలో ఇలాంటి పిచ్చి ప్రచారాలు చేస్తే ప్రజలు ఊరుకోరు అన్నారు. ఇప్పటికే ఒకసారి బుద్ధి చెప్పారని, మళ్లీ తనకేదో ఉందని పిచ్చి ప్రచారాలు చేసుకుంటే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజల మనస్సులు అర్థం చేసుకొని రాజకీయాలకు దూరంగా వుంటే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# రేషన్ కోటా పెంచండి!

(మొదటి పేజీ తరువాయి..)

వల్ల రైతులకు ఆర్థికంగా నష్టమవుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన రూ. 1,468.94 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ఈ నిధుల విడుదల అత్యవసరమని, రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం త్వరగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద రాష్ట్రానికి సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన రూ. 343.27 కోట్ల బకాయిలు ఇంకా విడుదల కాలేదని, వీటిని తక్షణమే రాష్ట్ర ఖజానాకు బదిలీ చేయాలని కోరారు. సామాజిక రక్షణలో భాగంగా పేదలకు ఉచితంగా సరఫరా చేసిన బియ్యం ఖర్చు రాష్ట్రం భరించడం వల్ల, ఈ నిధుల విడుదల త్వరపడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సాంకేతిక, లాజిస్టిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ గడువును పొడిగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని మిల్లర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, గడువు పొడిగిస్తే బియ్యం సరఫరా మరింత సమర్థవంతంగా పూర్తి చేయగలమని వివరించారు. రాష్ట్ర రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా, వారి పండించిన ధాన్యం వ్యర్థం కాకుండా కేంద్రం తగిన సహాయం అందించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ హామీని ఆయన మరోసారి నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి



సంబంధించిన మరిన్ని ఆహార ధాన్య సరఫరా, నిధుల విడుదల తదితర అంశాలపై కూడా చర్చ జరిగింది. రాష్ట్ర అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం.

## 6న కేబినెట్ సమావేశం

బడ్జెట్ సమావేశాలు దగ్గరపడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. అందుకోసం ఈ నెల 6న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులపై చర్చించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ అంశాలను కేబినెట్‌లో సమీక్షించనున్నారు. అలాగే, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ప్రయోజనం కలిగించే కొత్త పథకాలను ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. ఈ పథకాలపై కూడా కేబినెట్‌లో చర్చించనున్నారు. కాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న ముఖ్యమైన అంశాలు కూడా ఈ సమావేశంలో కీలకంగా ఉండనున్నాయి. ముఖ్యంగా, ప్రతిష్టాత్మక బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బడ్జెట్ సమావేశాల్లో ఆమోద ముద్ర వేయనున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో, ఈ బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలుస్తోంది.





# వన్యప్రాణులతో అనుబంధ క్షణాలు

(మొదటి పేజీ తరువాయి..)

కోడలు రాధికా మర్చంట్ కూడా ప్రధానికి తోడుగా ఉన్నారు. వన్య ఓప్రాణుల పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వివిధ జంతువులతో మోదీ సన్నిహితంగా మెలిగారు. ముఖ్యంగా, ఆసియా సింహం పిల్లలు, తెల్ల సింహం పిల్లలు, అరుదైన క్లౌడెడ్ చిరుత పిల్లలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ అపురూపమైన క్షణాలను మోదీ తన అధికారిక యూట్యూబ్ హ్యాండిల్ ద్వారా షేర్ చేశారు. వంతారా పునరావాస కేంద్రంలోని ఆసుపత్రి, వెటర్నరీ సేవలను పరిశీలించిన మోదీ, అక్కడ ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ, సి. టి స్కాన్, ఐసీయూ తదితర ఆధునిక వైద్య సదుపాయాలను వీక్షించారు. ఆయన ఫీడింగ్ ఇచ్చిన తెల్ల సింహం పిల్లకు ఒక ప్రత్యేకమైన నేపథ్యం ఉంది పెద్ద సింహాన్ని సంరక్షించి ఈ కేంద్రానికి తరలించిన తర్వాతే ఆ పిల్ల జన్మించింది.

ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లో ఒక చిరుతకు లైఫ్-సేవింగ్ సర్జరీ జరుగుతుండగా, మోదీ సందర్శించారు. హైవేపై కారుతో ఢీకొన్న ఈ చిరుత తీవ్ర గాయాలతో కేంద్రానికి తేవబడింది. ఇక, సర్కస్ నుంచి



రక్షించబడిన గోల్డెన్ టైగర్, నాలుగు స్నో టైగర్లతో ప్రధాని కొంత సమయం గడిపారు. వంతారా కేంద్రంలోని అతి పెద్ద కొండచిలువ, రెండు తలల పాము, అరుదైన తాబేళ్లను కూడా పరిశీలించారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అతిపెద్ద ఏనుగుల ఆసుపత్రిని సందర్శించారు. అక్కడి వైద్యులు, సహాయక సిబ్బంది, వన్యప్రాణుల సంరక్షణకు అంకితమైన వర్కర్లతో ఆయన మాట్లాడారు.

### వంతారా గురించి

వంతారా కృత్రిమ అడవిగా, గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయెన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3,000 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేక ఏనుగుల ఆసుపత్రి ఉంది, ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఈ కేంద్రంలో దాదాపు 2,000 అరుదైన జంతువులు సంరక్షితంగా నివసిస్తున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న 1.5 లక్షల వన్యప్రాణులను రక్షించి ఇక్కడ పునరావాసం కల్పించారు. వంతారాలో 2,100 మంది నిపుణులు పనిచేస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణ, బయోడైవర్సిటీపై విజిటర్లకు అవగాహన కల్పించడంలో కూడా ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తోంది.

# కాంగ్రెస్‌లో కీచురాళ్లు

హైదరాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷-పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతున్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోపణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యనించారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈసారి 9 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అందులో అబ్బాయిలు 4,97,528 మంది, అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు 9:05 గంటల వరకు ప్రవేశం కల్పించనున్నారు. ఉదయం 8:45 నుంచి 9:00 మధ్య ఓఎంఆర్ షీట్లు పంపిణీ చేస్తారు. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల పరీక్షా కేంద్రం లొకేషన్ సులభంగా తెలుసుకోవచ్చు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చి, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ చేపట్టారు. పరీక్షల వేళ స్మార్ట్ వాచ్‌లు, అనలాగ్ వాచ్‌లను కూడా నిషేధించారు. ఏవైనా సమస్యల కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 92402 05555 సంప్రదించవచ్చు.